

అంతరిక్షం నుంచి ఇస్రో చైర్మన్ తో మాట్లాడిన శుభాంశు శుక్లా



AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక

తెలంగాణ గ్రూప్-1 అంశం.. ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా


సంపుటి : 03 సంచిక : 149 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 08-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## అసెంబ్లీకి రాలేని పిరికి వ్యక్తి జగన్ రెడ్డి



- మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ ఐదేళ్లలో చేయని అభివృద్ధి.. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఏడాదిలోనే చేసి చూపించారని ఉద్ఘాటించారు. మిగతా 2లో

ఈ నెలాఖరులోగా ఏఎంసీ, దేవాలయ కమిటీల నియామకం పూర్తి చేస్తామన్న మంత్రి

గత పొరపాట్లు పునరావృతం కానివ్వం.. పార్టీలో సంస్కరణలు తెస్తామని వెల్లడి

ప్రతి 4 నెలలకోసారి కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక

ఐదేళ్లు కష్టపడ్డా.. పట్టుదలగా పనిచేశా

టీడీపీలో కష్టపడేవారికే పదవులు.. రాజీపడే ప్రసక్తే లేదు

'ప్రపంచాన్ని విద్య ఏ రకంగా మారుస్తుంది.. సార్?'

ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### ఈ ఏడాదే నిరుద్యోగ భృతి ఇస్తాం

### పార్టీలో సంస్కరణలు తెస్తాం

నెల్లూరు: ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు.సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మిగతా 2లో




## ఆ జాబితా ప్రకారం వారి సంగతి చూస్తాం




- ప్రతి వైసీపీ కార్యకర్త ప్రత్యర్థుల పేర్లతో బుక్ తెరవాలని పిలుపు
- అధికారంలోకి వచ్చాక ఎక్కువ కేసులు ఉన్నవారికే ప్రాధాన్యమని వ్యాఖ్య మిగతా 2లో

## స్వేచ్ఛ కోసం.. అమెరికా పార్టీ.. ప్రస్తుత వ్యవస్థను ఓడిద్దాం

టెస్లా సీఈవో, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన చేశారు.



టెస్లా సీఈవో, బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన చేశారు. 'బిగ్ బ్యూటిఫుల్ బిల్'పై ట్రంప్ సంతకం పెట్టిన మరుసటి రోజే 'అమెరికా పార్టీ' ఏర్పాటు చేసినట్లు మిగతా 2లో

## పుతిన్ అంతే.. చంపుతూనే ఉంటారు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన మనుషులను చంపుతూనే ఉంటారంటూ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. మిగతా 2లో

## టెక్సాస్‌లో వరద బీభత్సం... 69కి చేరిన మృతుల సంఖ్య

అమెరికాలోని టెక్సాస్‌లో జల ప్రళయం

వరదల కారణంగా 69కి పెరిగిన మృతుల సంఖ్య



మెరికాలోని టెక్సాస్ రాష్ట్రాన్ని భారీ వరదలు ముంచెత్తాయి. ఈ జల ప్రళయంలో మృతుల సంఖ్య 69కి చేరింది. చనిపోయిన వారిలో 21 మంది చిన్నారులు ఉండటం మిగతా 2లో

## ఏకలవ్య భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి



- ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి:ఎమ్మెల్సీ కవిత
- ఏకలవ్య భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
- మాజీ సీఎం కేసీఆర్ మొదలుపెట్టిన ఏకలవ్య భవన నిర్మాణాన్ని పూర్తిచేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు

కవాడిగూడ : ఏకలవ్య భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగతా 2లో

ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, సంక్షేమ శాఖ అధికారులతో ఇందిరా డెయిరీ ఏర్పాటు పై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు.

ఇందిరా మహిళా డెయిరీకి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతి పనుల వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరా డెయిరీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, రెండు గేదెల తో పాటు నాలుగు పాడి పశువులకు సరిపడా షెడ్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

### ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

## పారదర్శకంగా పూర్తిచేయాలి


### ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు: భట్టి విక్రమార్క

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

### ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదు

మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గా చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి, మిగతా 2లో



పాడి పశువుల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గేదెలు కొనుగోలు కమిటీ పారదర్శకంగా పనిచేయాలని, ఏలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

### కొత్త జిల్లాలకు తహసీల్దార్ ,ఇతర కార్యాలయాలకు

## అదనపు పోస్టులు మంజూరు చేయాలి



- కొత్త జిల్లాలు తహసీల్దార్, ఇతర కార్యాలయాలకు అదనపు పోస్టులు మంజూరు చేసి ఉద్యోగుల కొరత లేకుండా చూడాలని బీసీ సంక్షేమ శాఖ జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.
- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈసందర్భంగా వివరిస్తూ 2017లో మున్సిపల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ లు, గ్రామ పంచాయతిలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి అవసరమైన అదనపు పోస్టులు సృష్టించలేదని దీంతో మిగతా ఉద్యోగులు అదనపు బాధ్యతలతో విధులు నిర్వహించాల్సి వస్తోందన్నారు. మిగతా 2లో

## చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు

### మారుతున్న కాలానికి అనుగుణంగా పనిచేయాలి

ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోతారు.

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు కచ్చింగా మోసపోతారని.. ఇలా మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్లు అనడంలో తప్పే లేదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు.

వంగా గీత అధ్యక్షతన పిఠాపురంలో జరిగిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స పాల్గొని ప్రసంగించారు.




కాకినాడ: చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు కచ్చింగా మోసపోతారని.. ఇలా మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్లు అనడంలో తప్పే లేదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మిగతా 2లో

### 23 ఆకస్మిక వరదలు, 19 క్లౌడ్ బరస్ట్‌లు.. కుండపోత వర్షాలకు హిమాచల్ అతలాకుతలం



భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండ చరియలు, ఆకస్మిక వరదలతో హిల్ స్టేట్ హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలమవుతోంది.

జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి.

భారీ వర్షాలు, విరిగి పడుతున్న కొండ చరియలు, ఆకస్మిక వరదలతో మిగతా 2లో


### నగరాలు' సామాజిక వర్గానికి బీసీ 'డి'

## ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు

### బీసీ-డీలుగా నగరాలు: మంత్రి సవిత హామీ

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాల సామాజిక వర్గీయులను బీసీ-డీలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు.

తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులతో కలిసి టీడీపీ బీసీ నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేశ్ కలిసి వినతిపత్రం అందజేశారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాల సామాజిక వర్గీయులను బీసీ-డీలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులతో కలిసి మిగతా 2లో

# పదవీ విరమణ సన్మాన వేడుకలు




**జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆదోని డివిజన్ పరిధిలో కౌతాళం మండలం మల్లన హట్టి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. నాగప్రసాద్ గారిని పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఎస్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు.... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆదోని ఎంఇఓ..1 భూపాల్ రెడ్డి, ఆస్పరి ఎంఇఓ. 1జి.రాజేంద్రప్రసాద్, ఆలూర్ ఎంఇఓ .2 చిరంజీవి రెడ్డి, అస్పరి ఎంఇఓ.2 తిరుమల రావు గార్లు మరియు ఎస్టీయూ రాష్ట్ర, జిల్లానాయకులు బి.నాగరాజు, జి.వీర చంద్ర యాదవ్, పి. నాగేంద్రప్ప,ఎస్.నరసింహులు, గ్రేడ్..2 ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి ,కాశి విశ్వనాథశాస్త్రి, రవి, ఉరుకుందప్ప, రంగన్న, విశ్వనాథ్ తదితరులు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడరు, ఎంతో మంది విద్యార్థులను నాగప్రసాద్ తీర్చదిద్దాడని,ఎస్టీయూ సంఘ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృతి ఎంతో పవిత్ర మైనదని, అన్నీ వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అన్ని వృత్తులవారిని తయారు చేసే వృత్తి ఉపాధ్యాయి వృత్తి అని వక్తలు ప్రసగించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయాలు, ప్రహ్లాద, ప్రసాద్, సుధాకర్, ఎమ్.శ్రీనివాసులు, జ్యోతి మూర్తి, చెన్నకేశవులు, నారయణ అనుమన్న, వెంకట రమణ, వెంకోజు, వి. శ్రీనివాసులు, , తిమ్మప్ప, కలందర్ ,నాగరాజు,అల్తాఫ్,సన్నప్ప చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

### అధికారులకు వినతి పత్రం

# ఇచ్చినా కూడా, పట్టించుకోవడం లేదు

అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు......???

అనంతరం %ణాఖ% ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది





**జూలై 7 (అఖండ భూమి న్యూస్):** వినతి పత్రాన్ని ఉద్దేశించి %ణాఖ% జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ మాట్లాడుతూ...... పోయిన సోమవారం %ా+=ా% లో వినతి పత్రం ఇచ్చినా కూడా అధికారులు స్పందించలేదు. ఇప్పటికైనా ధనాపురం గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు... కానీ అక్కడ బారి కేడ్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... కావున పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, చెప్పినా కూడా అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యం చూపిస్తూ కాలయాపన చేస్తున్నారు విద్యార్థుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం విద్యార్థులు రోడ్డు మార్గంలో దాటేటప్పుడు విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.... ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ధనాపురం హైస్కూల్ పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులను రోడ్డెక్కించి ధర్నాకు దిగేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి అధికారులకు చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు వినోద్ మురళి కిరణ్ రవి తదితరులు పాల్గొనడం జరిగింది....

### రైల్వే నిర్మాణ పనులను

# పరిశీలించిన జీఎం సందీప్ మాథూర్



**బెల్లంపల్లి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన దక్షణ మధ్య రైల్వే జీఎం సందీప్ మాథూర్,3వ రైల్వే ప్లాట్ ఫామ్ లను ఆర్ ఓ హెచ్ షెడ్,సిక్ లైన్ షెడ్ లాబీ రూమ్ రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు,సిగ్నలింగ్ పనులను పరిశీలించి న రైల్వే జీఎం,రైల్వే స్టేషన్ లో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసిన రైల్వే జీఎం సందీప్ మథూర్,అనంతరం మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిశీలనాకు వెళ్లారు...

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం.



**ఆలేరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మాదిగ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తన ప్రస్థానాన్ని ప్రారంభించి 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం అనంతరం జరిగిన పరిణామాలను వివరించారు. సాధించిన హక్కులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాటికాయల నరేందర్ మాదిగ, పట్టణ అధ్యక్షులు సోమవారం జయరాజ్ మాదిగ, జిల్లా నాయకులు గూడెపు మధు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు...

# హాస్పిటల్ పై ఎస్ఓటి పోలీసుల దాడి

**భువనగిరి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గాయత్రి హాస్పిటల్ పై ఎస్ఓటీ పోలీస్ లు జరిపిన దాడిలో అనేక విషయాలు వెలుగులోకి. ఇద్దరు మహిళలకు అబార్షన్ చేసిన డాక్టర్ శివ, శివుని అదుపులోకి తీసుకున్న పోలీసులు. ఎస్ ఎల్ ఎన్ ఎస్ ల్యాబ్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు నిర్ధారణ. ల్యాబ్ యాజమాని పాండు పై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం చట్టారీత్య నేరం అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, పరీక్షలు చేసి, అబార్షన్ చేస్తున్న వైద్యులపై కేసులు నమోదు చేశామని తెలిపారు....

# మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**మెదక్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మెదక్ ఎమ్మెల్యే సొంత గ్రామం కొర్విపల్లి నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. భారీ కాన్వాయ్ తో తెలంగాణ భవన్ కు కదిలిన మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. భారీ కాన్వాయ్ కి జెండా ఊపి ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీలో చేరనున్న మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం.....

## గ్రామ పరిపాలన అధికారులుగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించండి...

రెవిన్యూ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన పూర్వ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం....



**ఆలేరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** పూర్వ వీఆర్వోలకు, వీఆర్ఏలకు ఎలాంటి షర్తు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ సోమవారం నాడు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూర్వ గ్రామ రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ, మహమ్మద్ నజీర్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థను ఇతర శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర శాఖలకు బదిలీ చేసే వరకు వారందరూ రెవిన్యూ శాఖలోనే ఉద్యోగాలు చేశారని గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే అర్హత కలిగిన 3500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పిస్తూ, పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు, రెవిన్యూ సహాయకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ రెవిన్యూ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# 13, 14న జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షులు ఇక్బాల్ పిలుపు...




**భువనగిరి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** జూలై 13, 14 తేదీలలో గద్వాల్ లో జరిగే ఆవాజ్ మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగిన ఆవాజ్ జిల్లా కమిటీ సమావేశం ఎండి పాషా అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ ఆవాజ్ సంఘం మైనార్టీల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం, జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మైనార్టీలలో అక్షరాస్యత, సామాజిక అసమానతలు రూపుమాపే విధంగా ఆవాజ్ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలు, అణచివేతల ధోరణి కొనసాగిస్తుందని ఆరోపించారు. బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రంలో మైనార్టీల నివాసాలపై బుల్డోజర్ల నడిపిన చరిత్ర బిజెపికి ఉందని గుర్తు చేశారు. మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేసి సమాజంలో రెండవ తరగతి పౌలుగా చూస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ప్రజల మధ్య సోదర భావం పెరగాలంటే దేశంలోని లౌకికవాద ప్రజాస్వామ్యం మార్గమని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆవాస్ నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. మైనార్టీలపై తప్పుడు ప్రచారం చేసే బిజెపి పాలకులు, మైనార్టీల స్థితిగతులపై అధ్యయనం చేసిన జస్టిస్ సచార్ కమిషన్ తన నివేదికను ప్రవేశపెడుతూ దేశంలో మైనార్టీల పరిస్థితి దళిత, నిజంగా పరిస్థితుల కంటే హీనంగా ఉన్నాయని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సూచనలు చేసినప్పటికీ పెడచెవిన పెట్టిన పాలకులు, అధికారంలో ఉన్న బిజెపి నేతలు గత పదకొండు సంవత్సరాలుగా మైనార్టీల బతుకులు మారే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మైనార్టీలపై కాషాయం మూకలు దాడులకు పాల్పడే విధంగా కొన్ని వర్గాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రజల మధ్య ఐక్యత, సోదర భావం ఉండి ముందుకు కదిలినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలో 20 శాతం మంది మైనార్టీల జీవన ప్రమాణాలు అట్టడుగున దిగజారిపోయి, దేశం అభివృద్ధి చెందినప్పటికీ అది వికలాంగత్వమే అవుతుందని చెప్పారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. గద్వాలలో జరుగుతున్న ఆవాజ్ మూడవ రాష్ట్ర మహాసభలో దేశంలో పెరిగిపోతున్న మత విద్వేషాలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, లౌకికవాదానికి ఎదురవుతున్న సవాళ్లు, ప్రజాస్వామ్య పరిరక్షణ లాంటి అనేక అంశాలపై కులం కుశంగా చర్చలు జరుగుతాయని తెలిపారు. ఆవాజ్ రాష్ట్ర మహాసభలకు ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కె లతీఫ్, దుర్గ కాశీల సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఇమామ్ పాషా, ఆవాస్ జిల్లా నాయకులు మీరు, యూసఫ్, ఆలీ ముఫ్తార్, హుస్సేన్, ఎండి జహీర్, ఎండి సాజిద్, గౌస్, తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వము వెంటనే రద్దు చేయాలి



8,గంటల పని విధానాన్ని అమలు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్.

**బెల్లంపల్లి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం ఆర్డీఓ కు వినతిపత్రం అందయించిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇప్పటికే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా 4,లేబర్ కోడ్ లుగా అమలు చేయుటకు పూనుకుంటున్నదన్నారు.కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు,ఉద్యోగ భద్రత,కార్మికుల సంక్షేమం,రక్షణ,కనీస వేతనాలు లాంటివి లేబర్ కోర్టులలో నామమాత్రం చేయబడ్డాయి వీటికి వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది.ఇటువంటి నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం అంటూనే ఆ లేబర్ కోడ్ లలోభాగమైన పని గంటలను పెంచుతూ స్పష్టత లేని ఉత్తర్వులు ఇవ్వడం గర్హనీయమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోడీ తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక బాటలోనే నడుస్తుందనడానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర కార్మిక ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ,ఏఓ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గం చేపట్టే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించరూ.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ.చాంద్ పాషా,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నీరటి రాజన్న,టీ యూ సీ ఐ, జిల్లా కన్వీనర్ గోకర్ల శంకర్,టీ ఎన్ టీ యూ సీ నాయకులు మేకల రాజన్న,ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు చంద్రన్న, నారాయణ,సురేష్,టీ యూ సీ ఐ,దిగుట రాజకుమార్,టీ ఎన్ టీ యూ సీ,ఎండి సుభాన్,ఏం.రాజయ్య,తదితరులు పాల్గొన్నారు...

# పెంచిన 6వేల రూపాయల పెన్షన్ను వెంటనే అందించాలి

స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ శాసనసభలో చట్టం తేవాలి....

వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేసి, అన్ని జిల్లాలలో టి సి పి సి కేంద్రాలను ఏర్పాటు చేయాలి....

ఎన్పీఆర్డీ డిమాండ్...



**జనగామ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం పెంచిన 6000 రూపాయల పెన్షన్ పథకాన్ని వెంటనే అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు, ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు వారు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వ్యతిపత్రాన్ని తహసిల్దార్ కు అందజేసిన అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ శాసనసభలో ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేసి అన్ని జిల్లాలలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల సమస్యలను పరిష్కరించకుంటే జులై 21న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అన్ని జిల్లాలలోని వికలాంగుల పెన్షన్, నివాస స్థలాలు, ఇంటి నిర్మాణ రుణాలు, సబ్సిడీ రుణాలు తదితర సమస్యలపై వారు అధికారులతో చర్చించారు. జనగామ జిల్లాలో 11700 మంది వికలాంగులకు మాత్రమే చేయూత పెన్షన్ వస్తున్నాయని, గత పది సంవత్సరాల నుండి కొత్త పెన్షన్ కోసం వికలాంగులు దరఖాస్తు చేసుకున్న నేటి వరకు రాక వారు అనేక అవసరం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే పెన్షన్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ శాసనసభలో చట్టం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, అన్ని జిల్లాలలో టీసీపీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వికలాంగుల కార్పొరేషన్ లో క్యాడర్ క్రెంత్ ప్రకారం ఉద్యోగాలను ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత శాసనసభ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోకుంటే జులై 21న పెద్ద ఎత్తున అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్, డి వీరన్న, తదితరులు పాల్గొన్నారు....

### మృతుల కుటుంబాలను

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ఆత్మకూర్ ఎం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాతృమూర్తి నరసమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి సోమవారం నాడు మృతుల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, వెంకన్న, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు, ఎండి హైమద్, సత్తయ్య, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# "ఏళ్ల తరబడి ఇక్కడే"

-గత ఆరు సంవత్సరాలుగా..?

-డ్రైవర్, కండక్టర్ బుకింగ్ చేసేది ఒక్కరే..?

-బాన్సువాడకు ఆర్టీసీ డిపో ఏడీసీ గా ప్రమోషన్..?

-ఒక్క రోజులోనే మళ్లీ ఆర్మూర్ కు బదిలీ..?

-ప్రజా ప్రతినిధి అండదండలతోనే నా..?



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 07: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఆర్టీసీ డిపోలో ప్రస్తుతం ఏడీసీ(అసిస్టెంట్ డిపో క్లర్క్) డ్రైవర్ ల బుకింగ్ ఒకరు, కండక్టర్ ల బుకింగ్ మరొకరు చేయాల్సి ఉన్న రెండు డ్యూటీలు ఒక్కరే చేస్తున్నట్లు తెలిసింది. ఆర్మూర్ నుండి ఏడీసీ గా బాన్సువాడ డిపోకు ప్రమోషన్ రావడంతో రిలీవింగ్ పై వెళ్లిన వ్యక్తి ఒక ప్రజా ప్రతినిధి అండదండలతో మరుసటిరోజే మళ్లీ ఆర్మూర్ డిపోలో ఏడీసీగా విధుల్లో చేరినట్లు వినికిడి..? ఒకసారి బదిలీ అయిన తర్వాత మళ్లీ అదే స్థానంలో పోస్టింగ్ ఇవ్వరు. కానీ ఆ వ్యక్తికి మళ్లీ అదే స్థానంలో పోస్టింగ్ ఇవ్వడం ఆశ్చర్యంగాను, వింత గాను ఉంది. గత ఆరు సంవత్సరాల నుండి ఒక్కచోటే విధులు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడీసీ(అసిస్టెంట్ డిపో క్లర్క్) పై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బహదూర్ పేట, చిన్న కందుకూర్ మార్గాన్ని పరిష్కరించిన ప్రభుత్వ విప్...

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ప్రజలు....




**ఆలేరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేట నుండి యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి వెళ్లే లింకు రోడ్డును పలువురు రైతులు అక్రమంగా కబ్జా చేయడంతో గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లగా తానే స్వయంగా ఆ స్థలానికి వెళ్లి రైతులతో చర్చించి రోడ్డు సమస్యను పరిష్కరించారు. రైతులకు నష్టం జరిగితే తానే స్వయంగా నష్టపరిహారం చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పనితీరును ఆశిస్తూ రాజకీయాలకు అతీతంగా సంబరాలు చేసుకున్నారు. ఇలాంటి ప్రజా ప్రతినిధి తమ ప్రాంతానికి ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు......

## 4.86 కోట్ల వ్యాయామంతో నిర్మించిన ఐ లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

రాష్ట్ర రోడ్డు భవనాల , సినీ ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భముగా పూల మొక్క అందచేసి పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు పిట్లం రోడ్, తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ఈ సందర్భంగా ప్రజలకు సులువుగా ప్రయాణించడం ఉంటుందని రహదారుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. బీచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యాయామంతో రోడ్డు పనులకు శంకుస్థాపన. బీచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యాయామంతో నిర్మించే రోడ్డు పనులకు రాష్ట్ర రోడ్డు భవనాల, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, లక్ష్మీ కాంతారావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ , నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 08-07-2025

# కార్మిక, కర్షక హక్కులను హరించే పార్టీలన్నీ ఒక్కటే

రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను రద్దు చేయాలి...

సిపిఎం జిల్లా నాయకులు సుధాకర్ డిమాండ్....




**వైరా జూలై 7 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక హక్కులను హరిస్తుంటే, వాటికి మద్దతు ఇచ్చే బూత్వా పార్టీల విధానాలు ఒక్కటేనని సిపిఎం జిల్లా నాయకులు సుంకర సుధాకర్ అన్నారు. సోమవారం నాడు ఖమ్మం జిల్లా వైరా పట్టణ కేంద్రంలోని బోడెపూడి భవనంలో జరిగిన పట్టణ కమిటీ, శాఖ కార్యదర్శిల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాసే విధానాలలో బూర్జో పార్టీల విధానాలు ఒకటేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పై నిరంతరం ఆరోపణలు చేసే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని చూడడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించేందుకు జూలై 9న దేశంలోని అన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని ప్రజాసంకల్ప సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం కార్మికులు పోరాడి, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు చేస్తున్న కుట్రలను కార్మిక వర్గం సంఘటితంగా తీపి కొట్టాలని సూచించారు. కార్మికుల పని గంటలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలను, కార్మికుల శ్రమను పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలు మరింత దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. కార్మికుల హక్కులను కాలరాసే జీవనం తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు తానా అంటే తందానా అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు పరుగుతూ అమలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులు, కర్షకుల హక్కుల కోసం వామపక్షాల ఆధ్వర్యంలో కొనసాగిన సుదీర్ఘ పోరాటానికి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం విధానం వరకు సై అంటే అమలు చేస్తూ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశావాద రాజకీయాలను వదిలి, కార్మిక హక్కుల కోసం తమ ప్రభుత్వ విధానాలను కొనసాగించాలని సూచించారు. జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఒకవైపు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతూ, మరోవైపు రాష్ట్రంలో 10 గంటల పని విధానాలజీవును విడుదల చేయడం కార్మికులు, కర్షకుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి, విశ్వనీయతను చెప్పకనే చెప్పినట్లుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ నాయకులు మచ్చ మని, పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల రజిత, మోహన్ రావు, సంక్రాంతి నరసయ్య, కొంగర సుధాకర్, అనుములు రామారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, శాఖ కార్యదర్శి బెజవాడ వీరభద్రరావు, సంక్రాంతి పురుషోత్తమరావు, కంసాని మల్లికాంబ, ఎనమద్ది రామకృష్ణ, ఓర్సు సీతారాములు, తదితరులు పాల్గొన్నారు....

# తమ సమస్యల పరిష్కారం, ప్రజా, ప్రభుత్వ రంగాలను రక్షించడమే సమ్మె ముఖ్య ఉద్దేశం

సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్....



**హైదరాబాద్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** దేశంలోని అనేక పరిశ్రమలలో పనిచేస్తూ, ప్రజల అవసరాలను తీర్చడంలో తమ ప్రాణాలను సైతం కోల్పోతూ అనేక వ్యయ ప్రయోగాలకు ఓర్చి, దేశ సంపదకు దృష్టికర్తలు అయిన కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ దేశంలోనే ప్రజా, ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ సంపదను రక్షించేందుకే జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను చేపట్టినట్లు సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తెలిపారు. సోమవారం నాడు ఆయన అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యం కార్పొరేటు శక్తులకు సేవలు చేస్తూ, దేశ సహజ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ, దేశంలోని యువతకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు లేకుండా చేసేందుకు చేస్తున్న కుట్రలలో భాగమే నాలుగు లేబర్ కోడ్లు అని ఆరోపించారు. గతంలో యూపీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తే, వాటిని ఆధారంగా చేసుకుని, మతం రంగు కలుపుకొని అధికారంలోకి వచ్చే ముందు విదేశాలలోని నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రజల ఖాతాలలో జమ చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించి, దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని బీరాలు పలికిన మోడీ తాను అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను తొలగించి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడమే ధ్యేయంగా తన పదవీ కాలాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు భవిష్యత్తులో ఎలాంటి హక్కులు లేకుండా చేసేందుకు, కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని చెప్పారు. అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేస్తూ, అన్ని రకాల పనులకు సమాన వేతనం అందించేందుకు ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల పనులు చేస్తున్న ఉద్యోగులకు ఈపీఎఫ్ పెన్షన్ స్కీంను కనీసం తొమ్మిది వేల రూపాయలు అందించి, వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. గిగ్ కార్మికులు, మత్స్యకారులు, గృహ నిర్మాణ రంగ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారందరికీ వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ అందేలా చూసేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్పిఎస్, యుపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, బోనస్ పై ఉన్న అన్ని పరిమితులను తొలగించి, గ్రాడ్యుటీ మొత్తాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. దరఖాస్తు సమర్పించిన 45 రోజులలోపు కార్మిక సంఘాల నమోదు చేసి, సమ్మె హక్కు కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ ఎల్ ఓ కన్వెన్షన్ ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. ద్రవయోల్బణాన్ని నియంత్రించి, ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలని కోరారు. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిరుపివేసి, ఖనిజ వనరుల తవ్వకాల ప్రాతిపదిత చట్టాన్ని సవరించాలని అన్నారు. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత రంగ కార్మికుల సంక్షేమం కోసం, రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలని కోరారు. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలకు స్వామినాథన్ సిఫారస్ ప్రకారం (సీ టు ప్లస్ ఫిఫ్టీ) మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. విత్తనాలు, ఎరువులు, విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని కోరారు. పంటల భీమను ప్రవేశపెట్టి, రుణ బాధ్యతను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దుచేసి, విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలని సూచించారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చట్టం చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని చెప్పారు. దేశంలో అతి తీవ్రస్థాయిలో ఉన్న నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం పరిష్కరించేందుకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకంలో 200 రోజుల ఉపాధి కల్పించి, రోజుకు 600 రూపాయల కనీస వేతనాన్ని అమలు చేయాలని అన్నారు. అందరికీ ఉచిత విద్యను అందించి, ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలని చెప్పారు. 2020 నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్ ఆర్ ఏ) కఠినంగా అమలు చేసి, జీవ వైవిధ్య చట్టం 2023 -అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలని కోరారు. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నింటిని ఉపసంహరించుకొని, అటవీ భూమిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు, స్కీం వర్కర్లను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈ శ్రం పోర్టల్ నమోదు చేస్తున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి, ఆరోగ్య భీమా, ప్రసూతి ప్రయోజనాల సహాయక చర్యలు అందించాలని అన్నారు. ఇంటి పని వారికి ఐఎల్ఓ సిఫారసులను వర్తింపజేసి, ఉద్యోగ భద్రతను కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించి, అమలు చేయాలని చెప్పారు. బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పనులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి నిధులను సేకరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాలకు సూచించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడుకి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బతీసి, దేశ సమాఖ్య రక్షణను దెబ్బ తీసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజల హక్కుల కోసం తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల కార్మికులు, ప్రజలు, ఇతరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు......

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



కందరపు రాజనర్సు జిల్ల అధ్యక్షులు.

రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలి..


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉదయం 5 గంటలకు హాజరు పాయింట్ల వద్ద సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుందారపు రాజనర్సు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టడం నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించే విధంగా , కార్మికులను కట్టు బానిసలు చేసే విధంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు.తదితర డిమాండ్లతో జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులతో పాటు అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జూలై 9వ తేదీన మున్సిపల్ ఆఫిస్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు వేలాది మంది కార్మికులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టి అంబేద్కర్ చౌక్ వద్ద మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు శివరాజవా ,దీవెన, జ్యోతి, సావిత్రి ,ఇంద్ర, విజయ్ ,కిషన్, భరత్ ,శేఖర్ ,లక్ష్మణ్, గంగవ్వ, దోమకొండ బాలమణి ,సుల్తాన్, నర్సయ్య , మల్ల.రాజయ్య , విజయ , దుర్గ ప్రసాద్ బైండ్ల సులోచన సుశీలమ్మ , లక్ష్మి , నరేష్ , శ్రీను మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# గరం గరం చాయ్... ప్రజల పరేషాన్

శేరిలింగంపల్లిలో కల్తీ చాయ్ పత్తి, ప్లాస్టిక్ గ్లాస్ లు.. అంతుచిక్కని రోగాలతో ప్రజలు..

పట్టించుకోని సంబంధిత అధికారులు...







**రంగారెడ్డి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** విపరీతమైన విషపూరితమైన టీలు తాగడంతో ప్రజలు అంతుచిక్కని రోగాల బారిన పడి మృత్యువాతకు గురవుతున్న సంబంధిత అధికారులు నేటి వరకు పట్టించుకోవడంలేదని సమాచారం, ఇలాంటి సంఘటన ఎక్కడో కాదు రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి, బీరంగూడ,అమిన్ పూర్, విచ్చలవిడిగా గరం గరం చాయ్ అంటూ ప్రజల సొమ్మును మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు, కనీసం కల్తీ ఛాయా పత్తిలో ఎలాంటి ఆకు కలుస్తుందని నేటి వరకు సామాన్య ప్రజలు గుర్తించకపోవడంతో అనేక రోగాల బారిన పడుతున్నారు, రోడ్లకు ఇరువైపులా టీ హొటల్స్ పెట్టి టీ పొడిలో విషపూరితమైన కెమికల్స్ కలిపి, దీనికి తోడుగా కాల కూట విషయంగా మారిన పాలు, దేనితోపాటు ప్లాస్టిక్ గ్లాసులలో టీ పోయడంతో గ్లాస్ లలో విషపూరితమైన పదార్థాలు నెలకొన్నాయని తాగే వారు గుర్తించలేక క్యాన్సర్ ఇతర రోగాల బారిన పడి వొత్తివాతకు గురవుతున్నట్లు తెలిసింది, ఇలాంటి సంఘటనలు శేరిలింగంపల్లి 106, ఆఫీస్ పెట్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, పరిసర ప్రాంతాలలో రోడ్ల ఇరువైపులా టీ కొట్టు పెట్టి విక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది, సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ప్లాస్టిక్ గ్లాసులను నిషేధించి టీ పొడిలో ఎలాంటి కలుషితమైన కెమికల్స్ ఉన్నాయో గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

# కామారెడ్డి జిల్లాలో డి డి ఎన్ పూజారుల సమావేశం

దూప దీప నైవేద్య అర్చక సంఘం..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆత్మీయ సమ్మేళన పోతూరి ఆంజనేయ స్వామి దేవాలయం సదాశివనగర్ కామారెడ్డి లో జరిగింది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ విజయ రామారావ్ ముఖ్య అతిథి గా వచ్చారు కమిషనర్ మాట్లాతు. అర్చకుల సమస్యలు నాకు బాగా తెలుసు ఎందుకంటే నేను బ్రహ్మనున్ని కత్తి సాము లాగా పనిచేయడం మీకు చాలి చాలని జీతం కుటుంబ భారం కొందరి తో ఒత్తిడి కానీ ముందుకంటే ఇప్పుడు కొన్ని రాయతీలు కల్పించి ప్రోత్సహం కల్పిస్తుంది. ప్రభుత్వం మనం వేతనం ఎక్కువ అడగడం తప్పు కాదు. దానికి దగ్గ పని కూడా చెయ్యాలి ఎప్పుడు ఎవరితో కంప్లైంట్ రాకుండా చూసుకో వాలి. మీరు అడిగిన ఐడి కాడ్స్ త్వరలోనే ఇస్తామన్నారు. రాష్ట్ర బీడీఎన్ నాయకులు కృష్ణ మాచర్యులు మాట్లాడుతూ. ప్రభుత్వం దగ్గరికి ఎన్నోసార్లు వెల్లి అర్చకుల సమస్యలు తెలియ జేస్తూ ఉన్నాను. అన్నారు. డి డి ఎన్ రాష్ట్ర వర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణమాచర్యులు వారి పాఠశాల శిష్యులతో పెద్దలను ఆహ్వానం జ్యోతి ప్రజ్వల ప్రముఖులకు ఆశీర్వచనం అందించారు. ఈసందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచప్ప మాట్లాడుతూ. అర్చకులకు సమస్య ఏది ఉన్న మీవేంటే ఉన్నాను అన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాదగ్గరకి వచ్చిన ఏ సమస్య అయిన తీర్చడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విషయంపై సానుకూలంగా స్పందించి అందరికి అండగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ,కార్యవర్గం, మండలాల కార్యవర్గం ,రెండు జిల్లాల పూజారులు ,550 మంది అర్చకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకుగాను శంకుస్థాపన...

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,





**అమీన్ పూర్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ,డిఈ వెంకటరమణ,ఏ.ఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


# పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....





**ఆత్మకూర్ ఎం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు మండలంలోని కామునిగూడెం గ్రామానికి చెందిన శంకర్ గౌడ్, గట్టు నరసమ్మలు మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ సోమవారం నాడు మృతుల నివాసాలకు వెళ్లి, వారి పార్థివ దేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు యాస కవిత ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, ఎల్ రమేష్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ తో కలిసి ప్రజలండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 107 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జతగాత్రుడిని పరమాసించిన ఎరుకల




**తుర్కపల్లి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయ పల్లి గ్రామానికి చెందిన పోతరాజు కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎరుకల కుమారస్వామి ఫౌండేషన్ చైర్మన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం నాడు కిష్టయ్య పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.....

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సౌండ్ సిస్టం వితరణ

-ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం పిప్రి రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మైక్ సెట్, స్పీకర్ లేక ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించడం లేదని గతవారం రోజుల క్రితం ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ (చార్టెడ్ అకౌంటెంట్) రాజశేఖర్ ను కలిసి ఫౌండేషన్ తరపున సౌండ్ సిస్టం ను వితరణగా ఇవ్వాలని కోరగా చైర్మన్ రాజశేఖర్ సానుకూలంగా స్పందించి 16 వేల విలువగల మైక్ సెట్, స్పీకర్ ను సోమవారం జూనియర్ కాలేజ్ లెక్చరర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్ రాజశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు బట్టు నరేందర్, శ్రీనివాస్, చంద్రమోహన్, లక్ష్మణ్, నరేష్, గంగాధర్, చైర్మన్ ప్రతినిధులు అర్గుల్ సురేష్, అంకాపూర్ రాజేష్, వ్యాపారవేత్త జక్కుల చంద్రశేఖర్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

# దళిత రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి

-ప్రజావాణిలో అక్కాపూర్ గ్రామస్తుల ఫిర్యాదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులు సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములకు పోడు పట్టాలు ఇప్పించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు జరిగింది. ఈ సందర్భంగా దళిత రైతులు నాగరపు కిష్టవ్వ, గడ్డం మధు, సంగు బాలయ్య మాట్లాడుతూ గత 60 ,70 సంవత్సరాల క్రితం నుండి భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, గత కొన్ని రోజులుగా ఫారెస్ట్ అధికారులు పోలీసు బలగాలతో అక్కాపూర్ గ్రామంలో మేము సాగు చేసుకుంటూ బతుకుతున్న భూములను ఫారెస్ట్ అధికారులు మాపై కేసులు పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా బోరు, మోటర్, వేసుకొని పంటలు పండించుకోని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అట్టి 50 ఎకరాల భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని పంట పండించుకోని బ్రతకడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని మాకు న్యాయం చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగిందని తెలిపారు. దయచేసి జిల్లా కలెక్టర్ 100 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ ని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజేందర్ శ్రీనివాస్, రాజవ్వ, సంతోష్, లక్ష్మి, ఎల్లయ్య, దేవయ్య, రేణుక, రాజబాబు, సంతోష్, నితిన్, సంతోష్, రాజయ్య, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-భార్గవి విద్యానికేతన్ 1999-2000 బ్యాచ్

-పుప్పాలపల్లి రిసార్ట్ లో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భార్గవి విద్యానికేతన్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు లలిత, ప్రమోద్ ల ఆధ్వర్యంలో జక్రాన్ పల్లి మండలం పుప్పాలపల్లి రిసార్ట్ లో సోమవారం ఆత్మీయంగా సమ్మేళనం నిర్వహించుకుని ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకుని ఆట, పాటలతో సంతోషంగా, ఉల్లాసంగా గడిపారు. ఒకరికొకరు పలకరించుకొని ప్రస్తుత విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమ్మేళనంలో భార్గవి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వెంకటేష్ గౌడ్, పవర్ జగదీశ్వర్, సంతోష్, నర్సారెడ్డి, ప్రదీప్, కర్తన్ అనిల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక నిల్వలను పరిశీలించిన తహసిల్దార్



**యాదగిరిగుట్ట జూలై 7 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డి గూడెం, కాచారం గ్రామాల సరిహద్దులో గల వెంచర్లలో అక్రమ ఇసుక దారులు ఇందిరమ్మ ఇల్లు ఇసుక పర్మిషన్ పేరుతో వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి, అక్రమంగా అక్రమ ఇసుకను తప్పు చేసిన విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ గణేష్ నాయక్ సోమవారం నాడు డంపు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా డంపు చేసిన ఇసుకను లారీలలో హైదరాబాద్ కు తరలిస్తున్నారని చెప్పారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## సుపరిపాలనపై తొలి అడుగు



**నెల్లూరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని 31 వ డివిజన్ టైలర్స్ కాలనీ నుంచి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మనందరి కోసం ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, డివిజన్ అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్ టిడిపి నాయకులు బత్తల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సోంపల్లి లో పండగ వాతావరణం లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**నెల్లూరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లాలోని సీతారామపురం మండలం సోంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దళిత నాయకులు నేలటూరి జాషువా మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దండోరా జెండాను ఎంఈఎఫ్ నాయకులు ఏవి రమణయ్యతో కలసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాషువా మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం అనునిత్యం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తూనే ఉన్నారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, దివ్యాంగుల పింఛన్ ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందంటే అది ఒక్క ఎమ్మార్పీఎస్ తోనే సాధ్యమైందన్నారు. అనంతరం జేసీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ.,.. మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాట ధీరుడు అని మందకృష్ణ మాదిగ వల్లనే నేడు మాదిగలు సమాజంలో గౌరవించబడుతున్నారని ప్రశంసించారు. మాదిగ జాతి పురోభివృద్ధి కొరకు మంద కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన ఆయన వెంట నడిచే దానికి సీతారామపురం మండల మాదిగ జాతి బిడ్డలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఊపిరి ఉన్నంతవరకు మందకృష్ణ మాదిగ తోనే మా ప్రయాణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కలివెల ఎలిషా కుమార్, జెసి , సహదేవ్,భాస్కర్, రమేష్, ఆదాము,దేవరాజు, ప్రసాద్,సుధాకర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించాలి..

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు..



**శంకవరం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలో తోటపల్లి, వెంకటనగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు, ప్రత్తిపాడు ఎంపీపీ గొల్ల కాంతి సుధాకర్, ఎంపీటీసీలు గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ లో జరిగే రక్తదాన శిబిరంలో పార్టీ శ్రేణులు యువత దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆపద సమయంలో ఉన్న వారు రక్తం దొరకకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులు తీర్చడానికి తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరాపు గంగరాజు, ఎంపీటీసీ పినిశెట్టి ప్రకాష్, సింద్రపు భాస్కరరావు, యెనుముల దొరబాబు, ఏనుగు పెద్ద, తదితరులు పాల్గున్నారు.

## లాలం అచ్చిరాజు అంత్యక్రియల్లో పాడే మోసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వెన్నెల పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అచ్చురాజు అంత్యక్రియల కార్యక్రమంలో సోమవారం గౌరవ ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయినపాత్రుడు వారి సతీమణి పద్మావతి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయబాబు నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు అయ్యన్నపాత్రుడు అచ్చిరాజు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అనంతరం అయ్యన్న స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయకుమార్ సింగంపల్లి సన్యాసి దేవుడు మాజీ ఎంపీటీసీలు అప్పిరెడ్డి మాణిక్యం బంగారు సూరిబాబు తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లోవ శెట్టి గోపి నాతవరం మాజీ సర్పంచ్ శెట్టి శ్రీనివాసరావు నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళ ప్రాంగణాలలో ప్రాంగణాలలో కొత్త కోర్సులు

-కెసిఆర్ హయంలో ప్రాంగణాలలో శిక్షణలు లేవు

-సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ప్రోత్సహిస్తున్నారు

-మహిళ ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి..






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మహిళ ప్రాంగణాలలో మహిళలకు శిక్షణ కోసం కొత్త కోర్సులు ప్రవేశపెడతామని మహిళా ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ శోభారాణి అన్నారు. ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం లో మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (ఉమెన్) ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్)లో శిక్షణ పొందుతున్న మహిళలకు క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రాంగణాలలో ఉచిత కోర్సుల్లో చేరి శిక్షణ పొందాలని చెప్పారు. ఈ కోర్సు సేవా భావంతో కూడిందని డబ్బుతో సంబంధంలేని మానవత్వం విలువలతో ఉన్న ఉద్యోగం అన్నారు. రాష్ట్రంలోని ఐదు ప్రాంగణాలలో అనేక కోర్సులు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో కార్పొరేషన్ ద్వారా మరిన్ని కొత్త కోర్సులు ప్రవేశపెడతామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. యువతకు ఉపాధి కల్పించడానికి స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. మగవారితో సమానంగా మహిళల కోసం డ్రైవింగ్ కోర్సులను ప్రవేశ పెడతామని చెప్పారు. మహిళలు డ్రైవింగ్ నేర్చుకుంటే ఎలక్ట్రికల్ ఆటోలను రుణం కింద ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా కోర్సులను పెట్టడానికి సహకరించాలని చెప్పారు. మహిళలు ఇంట్లో టీవీ సీరియల్స్ చూడకుండా ఇలాంటి కోర్సులలో చేరి శిక్షణ పొందాలన్నారు. ఈ శిక్షణల ద్వారా మహిళల్లో దాగి ఉన్న స్కిల్ వెలుగులోకి వస్తుందన్నారు. మహిళా ప్రాంగణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు మహిళా ప్రాంగణాలు కనుమరుగయ్యే విధంగా చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మహిళా ప్రాంగణాలను జీవం పోసి వినూత్న కోర్సులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రాంగణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి శిక్షణ కోర్సులను పెట్టి అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు సేవనే దైవంగా భావించి పనిచేయాలన్నారు. కంప్యూటర్ కోర్స్ లో శిక్షణ పొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డబ్ల్యూసీడిసి మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, డిచ్ పల్లి సిడిపిఓ జ్యోతి, ప్రాంగణం అధికారిని ఇందిరా, సిబ్బంది రాజశ్రీ, పద్మ, శ్వేత, నిఖిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




-పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక సంబరాలు

-పార్టీ జెండాను ఆవిష్కరించిన మైలారం బాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు అధ్యక్షతన పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైలారం బాలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31 ఏళ్లుగా మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధించడంతోపాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్లు పెంపు కోసం ఎమ్మార్పీఎస్ క్రియాశీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలను చేయడానికి ఎల్లవేళల ఎమ్మార్పీఎస్ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాలు మసగారిన కులాలకు స్ఫూర్తిని నింపాయ న్నారు. మాదిగ జాతికి ఆత్మగౌరవం తెచ్చిన మందకృష్ణ మాదిగకు యావత్తు మాదిగ జాతి రుణపడి ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్యామ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇందారపు రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాము, మండల ప్రధాన కార్యదర్శి నూతపల్లి సంతోష్, మండల ఉపాధ్యక్షుడు మంగళారం రవి, సంకేపల్లి విప్లవ్, సంతోష్, ఓకే రా భూమన్న, రింగుల భూషణ్, టెడ్డి నరసయ్య, మల్కన్న, నల్ల రాజారాం, కృష్ణయ్య, మాదిగ ఉద్యోగ సమాఖ్య మద్దూరి గణేష్, మైదం సుదర్శన్, పొన్నాల రాజన్న, గంగన్ స్వామి, మద్దూరి తరుణ్, సంకెపల్లి తరుణ్ తదితరులు ఉన్నారు.

## నెల్లూరులో వీఆర్ మున్సిపల్ హైస్కూల్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్

మంత్రి నారాయణతో కలిసి ప్రారంభించిన మంత్రి

మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది

పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్

**నెల్లూరు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరంలోని వీఆర్(వెంకటగిరి రాజా వారి) మున్సిపల్ కార్పోరేష్ హైస్కూల్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులు చదువుకున్నారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకుని రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన వీఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పీ-4 స్ఫూర్తితో డీఎస్ ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

**భిక్షాటన చేసే ఇద్దరు చిన్నారులకు అడ్మిషన్ కల్పించిన మంత్రి నారా లోకేష్......**

వీఆర్ స్కూల్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి నారా లోకేష్ ముందుగా.. పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్ ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లకు తన చేతుల మీదుగా అడ్మిషన్ ఫాంలు ఏవో వెంకటరమణకు అందజేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చిన్నారులు కష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్ లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్....**

అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన వీఆర్ మున్సిపల్ హైస్కూల్ తరగతి గదులను మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. యాక్టివిటీ రూమ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, హైడ్రోపోనిక్స్ ల్యాబ్, రోబోటిక్ లాబ్, లైబ్రరీ, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు. అనంతరం ఆధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. క్రికెట్, వాలీ బాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

**పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం....**

పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం అని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని విద్య ఏ రకంగా మారుస్తుందని ఏడో తరగతి చదివే పర్నీక్ సాయి ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను ప్రశ్నించారు. ఇందుకు మంత్రి సమాధానం ఇస్తూ.. మంచి ప్రశ్న అడిగావు. పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ద్వారానే సాధ్యం. చదువు ద్వారానే ఉన్నతస్థానానికి వెళ్లగలం. ఎడ్యుకేషన్, ఇమ్మిగ్రేషన్ బలమైన సాధనాలు. నువ్వు కంపెనీ ప్రారంభించి పది మందికి ఉద్యోగాలు కల్పించాలని పర్నీక్ సాయిని ఉత్సాహపరిచారు.

**వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ అంటే ఏమిటి?.....**





తరగతి గదులు పరిశీలన సందర్భంగా 'వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్' అంటే ఏమిటని ఐదో తరగతి విద్యార్థినిని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన వారికి కృతజ్ఞతలు తెలపడం అని వివరించారు. తాను ఈ స్థాయికి రావడానికి తన తల్లి కారణమని ఈ సందర్భంగా చెప్పారు. తానే క్రమశిక్షణ నేర్పించారని, ఆమె వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి నారా లోకేష్ సంతకం చేశారు. కోయంబత్తూర్ తర్వాత వీఆర్ స్కూల్ లో ఏర్పాటుచేసిన రెండో హైడ్రోపోనిక్స్ ల్యాబ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు హైడ్రోపోనిక్స్ విధానంపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. మట్టి లేకుండా నీరు, కొబ్బరి పీచుతో మొక్కలను పెంచడమే హైడ్రోపోనిక్స్ విధానం అంటూ విద్యార్థులు మంత్రి లోకేష్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలి



**యర్రగొండపాలెం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** చెంచు గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని ఐటీడీఏ స్టేట్ ఆఫీసర్ స్వామి అన్నారు. సోమవారం పుల్లలచెరువు మండలంలోని కొమరోలు చెంచుగూడెంలో ఆయన సందర్శించారు. అసిస్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి రామారావు, పిఎంయు ఏపీవో మధుసూదన్ రావు తో కలిసి అక్కడ చెంచు గిరిజనులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఇంకా చెంచు గిరిజనులు వెనకబాటు గురవుతున్నారని చెప్పారు. దీనికి కారణం నిరక్షరాస్యతను అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు చదువు నేర్చుకోవాలని చెప్పారు. వారి పిల్లల్ని చక్కగా చదివించుకోవాలని అన్నారు. అనంతరం 54 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే తొమ్మిది మందికి ఆధార్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ కోఆర్డినేటర్ కామరుద్దీన్, సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వెంకట్రావు, వీటీడీఏ అధ్యక్షులు శ్రీను, డిజిటల్ అసిస్టెంట్ శ్రీను, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తోటలూరు లో తల్లి కూతురు ఆత్మహత్య



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 7 (అఖండ భూమి):** కుటుంబ ఇబ్బందులతోపాటు కలహాలతో సతమతమవుతున్న పరిస్థితిలో పెట్రోల్ పోసుకుని తల్లి, కూతురు ఆత్మహత్య కు పాల్పడి మృతి చెందిన విషాద సంఘటన ఇది. కొయ్యూరు మండలం రావాణపల్లి పంచాయితీ తోటలూరు కు చెందిన లువ్వా మౌనిక (23) ఆమె ఐదేండ్ల చిన్నారి కుమార్తె లాస్యను వెంటబెట్టుకుని తల్లి మౌనిక సోమవారం ఉదయమే తన ఇంటికి కొంత దూరంలోనే ఉన్న జీడిమామిడి తోటలోకి వెళ్లి తన వెంట తీసుకుని వెళ్ళిన పెట్రోల్ పోసుకుని తల్లి, కూతురు ఆత్మహత్య ప్రయత్నం కు పాల్పడ్డారు. అప్పటికే పూర్తిగా కాలిన వారిద్దరినీ నర్సీపట్నం ఏరియా హాస్పటల్ కు తరలించి వైద్యం అందించే ప్రయత్నం కుటుంబీకులు చేశారు. కుమార్తె లాస్య అప్పటికే మృతి చేరినట్టు డాక్టర్లు ధృవీకరించినట్టు తెలిపారు. కొన ఊపిరితో ఉన్న తల్లి మౌనిక పరిస్థితి పై ఆమెను విశాఖ కేజీహెచ్ కు రిఫర్ చేయగా ఆమె ను అక్కడకు తరలించి వైద్యం అందిస్తుండగా తల్లి మృతి చెందినట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. ఆత్మ హత్య కు పాల్పడి మృతి చెందిన ఇద్దరికీ పోస్టు మార్టం పూర్తి చేసి స్వగ్రామం తోటలూరు తరలించినట్టు ఎస్ ఐ తెలిపారు. తల్లి కూతురు ఆత్మహత్య కు పాల్పడేందుకు గల కారణాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.

## ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి

ఎంఈఓ పి ఆంజనేయులు



**యర్రగొండపాలెం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మండలం లోని అన్ని పాఠశాలలో 100 శాతం ముఖ ఆధారిత హాజరు వేయాల్సిందేనని ఎంఈఓ పి ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకూ మండలంలో 94 శాతం ముఖ ఆధారిత హాజరు వేస్తున్నారనీ తెలిపారు. కేవలం కొన్ని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలవారు మాత్రమే ఎందుకు వేయటం లేదని ప్రశ్నించారు. , సిగ్నల్ వున్నప్పటికీ పాఠశాలలో కేవలం కొంతమంది మాత్రమే వేసి మరికొంతమంది వేయకపోవటం తో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫోన్ చేసి వివరాలు సేకరించారు. ఇక మీదట ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పిలిచినపుడు వచ్చి తగు సంజాయిషీ యివ్వాల్సివుంటుందని తెలిపారు. మండలంలో ఎవరైనా సెలవులో వుంటే సెలవు యాప్ లో అప్లై చేయాలనీ తప్పనిసరిగా ఇన్ టైం , అవుట్ టైం , సరైన లొకేషన్ , డెప్యుటేషన్ చేసిన వారు తప్పనిసరిగా హాజరు వేయాలని, సూచించారు. విద్యార్థుల హాజరు కూడా 9.30 కి వెయ్యాలి అన్నారు. అలాగే అలాగే 10 వ తేదీ నిర్వహించబోయే మెగా పేరెంట్ మీటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలనీ , తల్లిదండ్రులకు , గ్రామ పెద్దలకు ఆహ్వానాలు పంపాలనీ , పండగ వాతావరణం లో కార్యక్రమం నిర్వహించి రికార్డు చేసుకుని ఆన్ లైన్ లో సమాచారం అప్ లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లూ నాయక్, సర్వే టీం మరియు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా కులాలకు అతీతమైన పేదల మనిషి : ప్రత్తిపాటి

వంగవీటి రాధా నాకు మంచి మిత్రులు... గతంలో ఎన్నికల ప్రచారం కూడా చేశారు

పవన్ కల్యాణ్ మద్ధతు.. బీజేపీ సహకారంతోనే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు

రాష్ట్ర ఆర్థికవ్యవస్థను బాగుచేయాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలు.. ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం

ఇర్లపాడు..అమీన్ సాహెబ్ పాలెం అభివృద్ధిని కోరుకునేవారు ప్రజల ప్రభుత్వానికి మద్ధతు తెలపాలి...





**చిలకలూరిపేట జూలై 7 (అఖండ భూమి న్యూస్):** వంగవీటి రంగా పేదల మనిషని...ఆయన ఏ ఒక్క కులానికో పరిమితం కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి ఇర్లపాడు.. అమీన్ సాహెబ్ పాలెంలో పర్యటించారు. ఇర్లపాడులో కృష్ణారావు.. కృష్ణంనాయుడు ఏర్పాటుచేసిన వంగవీటి రంగా విగ్రహాన్ని ప్రత్తిపాటి ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

**రంగా పేదల హృదయాల్లో ఉంటారు..**

వంగవీటి రంగా సమాజం కోసం కష్టపడిన వ్యక్తి అని.. ఆయన ఎప్పుడూ ప్రజల హద్రుదయాల్లో నిలిచి ఉంటారని ప్రత్తిపాటి చెప్పారు. రంగా కుమారుడు రాధా తనకు మంచి మిత్రులని 2019లో ఎన్నికల ప్రచారానికి వచ్చారని.. 24 ఎన్నికల్లో కూడా ప్రచారానికి రమ్మని ఆహ్వానించానన్నారు. నిస్వార్థంగా ఆలోచించే నాయకుడు కాబట్టే రాధా.. ప్రజల కోసం కూటమిప్రభుత్వానికి సంపూర్ణ మద్ధతు ప్రకటించారన్నారు. రంగా విగ్రహ దాతలకు.. కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

**పవన్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ పరిణితికి నిదర్శనం..**

మార్కాపురంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయ పరిణితితో మాట్లాడారని.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడాలన్నా... ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. చంద్రబాబుకే సాధ్యమన్న ఆయన వ్యాఖ్యల్ని ప్రజలు స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. పవన్ కల్యాణ్ మద్ధతు.. బీజేపీ సహకారంతోనే చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు ప్రగతిపథంలో నడుపుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ దెబ్బకు బలైపోయిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టే సామర్థ్యం చంద్రబాబుకే ఉన్నాయన్నారు. పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే జగన్ సహా వైసీపీ నేతలు భారీ మూల్యం చెల్లించుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కూటమిప్రభుత్వ ఏర్పాటులో పవన్ కీలక పాత్ర పోషించారన్నారు. చంద్రబాబు.. పవన్ సమిష్టిగా జగన్ దుర్మార్గాలను ఎదిరించి పోరాడబట్టే 164 సీట్లు వచ్చాయన్నారు.

**దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం.. చంద్రబాబు అమలుచేస్తున్నారు**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల సంతోషంకోసం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, రూ.4వేల పింఛన్ ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.13వేల చొప్పున ప్రభుత్వం అందించిందన్నారు. రూ.2వేలను పాఠశాలల అభివృద్ధికి కేటాయించి, తల్లిదండ్రుల సూచనలప్రకారమే విద్యాసంస్థల్ని అభివృద్ధిచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి తల్లికి వందనం...పింఛన్లు అందకుంటే సచివాలయ సిబ్బందే బాధ్యులవుతారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ.. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం.. నిరుద్యోగ భృతి అమలవుతాయన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతిగ్రామానికి తాగునీరు అందుతోందన్నారు. బనకకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే నియోజకవర్గానికి తాగు..సాగునీటి సమస్య ఉండదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇప్పటికే ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసిందన్నారు. కూటమినాయకులు ప్రజల్లో ఉంటూ..వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని. ఏడాదిలో కూటమిప్రభుత్వం చేసిన మంచిని ప్రజలు గర్తించాలని ప్రత్తిపాటి కోరారు. ఇర్లపాడు..అమీన్ సాహెబ్ పాలెం గ్రామాల్లోని తాగునీటి సమస్య త్వరలో పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, పునాటి కోటేశ్వరరావు (పేద కాపు), కామినేని నాగేశ్వరరావు, కామినేని లలిత రాంజనేయులు, కృష్ణమనాయుడు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో సిఐటియు ఏఐటియుసి బైక్ ర్యాలీ







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** 9వ తేదీ సమ్మె జయప్రదం కోసం బైక్ ర్యాలీ. జులై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ బాపట్లలో సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ బైక్ ర్యాలీ చీలు రోడ్ నుంచి ,అంబేద్కర్ విగ్రహం రథం బజార్ రైల్వే స్టేషన్ మీదగా పాత బస్టాండ్ చేరుకుంది. ఈ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ,అవుట్సోర్సింగ్ ,టైం స్కేల్ ,ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ లో జరిగిన ముగింపు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే పద్ధతుల్లో కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని దీని ప్రకారం 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటలు, కార్మిక చట్టాలు అమలు చేయకుండా యజమానులకు అనుగుణంగా చట్టాల్లో మార్పు చేశారని ,రెగ్యులర్ పోస్టుల స్థానంలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నియమిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు కార్మికులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సింగరకొండ ,సిఐటియు నాయకులు కే శరత్ ,కుమార్ రవి కిరణ్,మ బాబు ఓ లక్ష్మణ్ రత్నం తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ



**యర్రగొండపాలెం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మాదిగ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానేత పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం యర్రగొండ పాలెం పట్టణం లోని బాబు జగ్జీవన్ రామ్ కాన్సి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానికంగా ఉత్సవ వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ ముఖ్య అతిథిగా హాజరై, పుట్టినరోజు కేక్ కట్ చేసి కార్యకర్తలతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ ఈ దేశంలో దళిత సామాజిక న్యాయం కోసం నడిపిన ఉద్యమం ఆదర్శప్రాయమైనది. దశాబ్దాలుగా మాదిగ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచి ఉంటుంది. ఎమ్మార్పీఎస్ ఏర్పాటు ద్వారా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ సంఘటనలు మనందరికీ గర్వకారణం అని వ్యాఖ్యానించారు. మందా కృష్ణ మాదిగ నాయకత్వం లో మాదిగ వర్గం సాధించిన హక్కులు, సమాజంలో వచ్చిన అవగాహన ఎంతో కీలకమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య మాదిగ, బరిగల ఏసుదాసు మాదిగ, చేదురి గంగయ్య మాదిగ, కొర్రపోలు గురవయ్య మాదిగ, పల్లె జాన్ మాదిగ, కొర్రపోలు చిన్న గురయ్యా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరాలపై దాడి




పది మంది జూదరులు అరెస్ట్

అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం

రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ వెల్లడి

**ఆలమూరు,జూలై 7(అఖండ భూమి న్యూస్):** పేకాట శిబిరాలపై పోలీసులు చేస్తున్న విస్తృత దాడులతో జూదరుల్లో అలజడి, ఆందోళన ప్రారంభమైంది. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ నేతృత్వంలో పోలీసుల బృందం అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల మండలంలో చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం గ్రామాల్లోని శివారు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై దాడులు చేసి ఐదుగురిని అరెస్ట్ చేయగా ఆదివారం రాత్రి మరోసారి జొన్నాడ, సంధిపూడి గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి రూ.13,900 స్వాధీనం చేసుకున్నారు. అందులో జొన్నాడలో ముగ్గురు నుంచి రూ. 3600, సంధిపూడిలో ఏడుగురు నుంచి రూ. 10,300 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ విద్యాసాగర్ సోమవారం తెలిపారు. ఈ మేరకు ఏఎస్సై కె.సూర్య చంద్రరావు కేసు నమోదు చేయగా సీఐ విద్యాసాగర్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఉదయగిరి మాదిగ పాలెం 43 వ బూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం.



**ఉదయగిరి. జూలై 7 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మాదిగ పాలెం 43వ బూత్ లో సోమవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మెరకు ఉదయగిరి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం ఉదయగిరి లోని మాదిగ పాలెం లో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, ఉప్పుటూరి పెద వెంకటయ్య, నల్లిపోగు నరసింహులు, నల్లిపోగు రాజా, మాట్ల నాగయ్య, కొండలరావు మరియు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొంటూ కరపత్రాలను పంపిణీ చేయటం జరిగింది. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన రావడం ఎంతో ఆనందంగా వుంది.

# కొత్త ఎల్లవరం గ్రామంలో బీజామృతం తయారీ,విత్తన శుద్ధి కార్యక్రమం.



**గొలుగొండ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైతుల కోసం బీజామృతం తయారీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు బీజామృతం అందజేయడంతో పాటు దానిని విత్తనాలకు అప్లై చేసి భూమిలో విత్తే ప్రక్రియను చేపట్టారు. విత్తన శుద్ధి,నారు ఎదుగుదలను ప్రోత్సహించడం మరియు భూమి, విత్తనాల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టడం కోసం బీజామృతం తయారీపై ప్రత్యేక దృష్టి సారించారు. కేడీపేట యూనిట్ ఇంచార్జ్ రాజబాబు మరియు మండల ట్రైనర్ వరలక్ష్మి ఈ సందర్భంగా బీజామృతం యొక్క ప్రయోజనాలను వివరించారు. బీజామృతం విత్తనాలను రోగాల నుంచి రక్షించడంతో పాటు పంట ఉత్పత్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. స్థానిక రైతులు ఈ పద్ధతిని అవలంబించడం ద్వారా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,రైతులు,ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (%×జ్రా%లు) మరియు ట్రైనీ %×జ్రా%లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంలో మరియు స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో ముందడుగుగా నిలిచింది.

# ప్రజల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు ధన్యులు



శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి

ఘనంగా జరిగిన ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపుసభ

**కావలి,జూలై 7 (అఖండ భూమి న్యూస్):** నిస్వార్థంగా సేవలు అందించేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాలు -2025 ముగింపు కార్యక్రమం శ్రీనివాసం కల్యాణ వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించిన సంస్థలు,రక్తదాన ప్రేరేపకులకు పురస్కారాలు,సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిబద్ధత, నిజాయితీ, నిస్వార్థతలతో పనిచేసేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని, కావలి పట్టణంలో రెడ్ క్రాస్, ఐయంఏ,రోటరీక్లబ్,టీం సేవియర్స్, సంయుక్త,అభయం,జన విజ్ఞాన వేదిక సంస్థలు తాము ప్రభుత్వపరంగా చేసే సంక్షేమ కార్యక్రమాలకు సమాంతరంగా సేవలు అందిస్తున్నాయని అభినందించారు. కావలి లాంటి చిన్న పట్టణంలో వేలాదిమంది రక్తదాతలు ఉండడంలో రెడ్ క్రాస్ పాత్ర ప్రముఖమైనదని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతీ సంవత్సరం రక్తదాతల సమీకరణలో ప్రథమస్థానంలో నిలవడం తనకు కూడా గర్వకారణం అని ఆయన వివరించారు. కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు,ఆర్డీఓ యం వంశీకృష్ణ మాట్లాడుతూ,రెడ్ క్రాస్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి రామచంద్రరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలోని జిల్లా శాఖలతో పోటీ పడుతూ,కావలి సబ్ బ్రాంచ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు,పేదరిక నిర్మూలనలో భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ పాఠశాలల విద్యార్థులు తమ గాన, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. సంయుక్త నృత్య కళా నిలయం వారు ప్రదర్శించిన లఘునాటిక,రక్తం దొరకక ప్రజలు పడే ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు చూపి ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధికంగా రక్తసేకరణ శిబిరాలు నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐయంఏ ),అభయం,టీం సేవియర్స్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఇండోసోల్ సోలార్, వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తదితరుల సంస్థల ప్రతినిధులు,యన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన గుత్తికొండ కిషోర్ బాబు,ఆవుల రామకృష్ణ,యం వి సిద్దు,ఆలా శ్రీనాథ్ తదితర 60 మంది రక్తదాన ప్రేరేపకులకు, వ్యక్తిగతంగా అధికసార్లు రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు,ఆర్టీసీ రవికుమార్ తదితరులను జ్ఞాపిక,శాలువా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చేతుల మీదుగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి,రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లా కార్యదర్శి డాక్టర్ కె మాధవరెడ్డి,ఐయంఏ కార్యదర్శి డాక్టర్ వి గోపి,కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్,వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి,కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు,పాలకమండలి సభ్యులు మద్దుల నరసింహారావు, గొట్టిపాటి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, యన్ ప్రణీత్, డాక్టర్ పి శ్రీధర్, బెజవాడ ప్రసన్నకుమార్, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు,కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్,జి మురళీకృష్ణ గాయకులు యస్ రామచంద్రరావు, యస్ రమణయ్య,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందు, ముస్లింల సమైక్యతక కాసిం స్వామి పీర్లపండుగా



**పుల్లలచెరువు జూలై 7 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చాపలమడుగు గ్రామంలో ఆరో తారీకు ఆదివారం కులమతాలు లేకుడ అన్ని కులాల వారు ఐక్యమాత్రంగా ఘనంగా నిర్వహించిన పీర్ల పండుగ ముజావర్ దూదేకుల నాసరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రజలు భక్తితో నైవేద్యాలను బాదర్ల స్వామి కాసీంస్వామికి స్వీకరించారు వాళ్ళ చిన్న చిన్న కోరికలను బాదర్లస్వామి కాశీం స్వామి ని తీర్చమని వేడుకున్నారు.. అలాగే ఎర్రట నిప్పు గుణంలో భక్తితో నడుస్తారు.. ఉల్. హారామ్ అని పిలవబడే ఈపండు గ ఇస్లామీయ క్యాలెండర్ లోని మొదటి నెల మొహర్రం మాస మారం రోజున ఇస్లాం. నూతన సంవత్సరంప్రారంభించబడుతుంది ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల ప్రాచీన కాలంలో అసుర దినం అనగా ముహూర్తం యొక్క పదవ తేదీని సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పండుగ జరుపుకునే వారు ఈ పేరు వినగానే పేర్లు నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూమతం చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కానీ ఎంత మాత్రం పర్వదినాలు కావు సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త పరమపదించారు. ప్రజాస్వామ్య రీతిలో కాలీఫాలను ఎన్నుకోవాలి. హజరత్ అబూ బక్రి ద్ సిద్దిక్ హజ్రత్ ఉమర్హజరత్ ఉస్మాన్ హజరత్అలీ వివరంగా ఎన్నికైన వారే దైవ ప్రవక్త మనవలు హజ్రత్ అలీ తనయులు ఇమామ్ హుస్సేన్ ను ప్రతినిధిగా ఎన్నుకున్నారు. సిరియా ప్రాంత గవర్నర్ లో అధికార దాహం పెరిగి ఇమామ్ హుస్సేన్నుగద్దెదించు కోవాలనుకున్నాడు. యుద్ధంవలన అమాయకుల ప్రాణాలు పోతాయని తన పదవిని త్యాసించాడు అయితే కొద్ది వ్యవధిలోనే విషప్రయోగం గురై ఇస్తాడు ఇమామ్ కుటుంబ సభ్యులు స్త్రీలు పిల్లలు కలిసి మొత్తం 72 మంది ఇమామ్ హుస్సేన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుస్సేన్పరి వారం విరోచితంగా పోరాడి హుస్సేన్ ఒక్కరేమిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువును అడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్ధనలో నిమగ్నమైన ఇమామ్ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజుల విచార దినాలు అమరవీరుల నేలగా వర్ణిస్తూ పండుగల కాకుండా వర్ధంతిలా జరుపుకుంటారు. తెలంగాణలో హిందువులు ముస్లింలు సోదర భావంతో త్యాగానికి ప్రతిరూపంగా ఈ పండుగ జరుపుకుంటారు. హిందువులు దూది పేరు కుడుకలు చెల్లించి మొక్కులు తీర్చుకుంటారు. అసైదుల అడుతూ జాతీయ సమైక్యతకు మారుపేరుగా సోదర భావాన్ని పెంపొందించే పీర్ల పండుగ అని అంటారు. నవవిధ భక్తి మార్గాల ద్వారా భగవంతుని చేరుకోవచ్చు

# పార్టీ పరంగా కార్యకర్తలు.. ప్రభుత్వంలో ప్రజలే చంద్రబాబు తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

అనైక్యత, అభిప్రాయబేధాలతోప్రభుత్వానికి.. పార్టీకి చెడ్డపేరు వస్తోంది. ఇప్పటికైనా తీరు మార్చుకోండి.

నియోజకవర్గ గెలుపులో పట్టణ క్యాడర్ పనితీరే కీలక పాత్ర పోషిస్తోంది.

శాశ్వత అధికారమే మనందరి ఏకైక లక్ష్యమని గ్రహించండి

చేసిన పనిని చెప్పుకుంటే చాలు.. మరేపార్టీకి రాష్ట్రంలో పుట్టగతులుండవు

వైసీపీ దుష్ప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు మెరుపువేగంతో స్పందించాలి.

బూత్..క్లస్టర్.. యూనిట్ ఇన్ ఛార్జ లు.. పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.



**చిలకలూరిపేట జూలై 7 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వ ఏడాది పాలన... ప్రభుత్వ పనితీరు.. ప్రజలకు అందించిన సంక్షేమం.. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పదవులు పొందిన వారు ప్రజల్లోకి వెళ్లకపోతే కోరి సమస్యలు కొని తెచ్చుకున్నట్టేనని ప్రత్తిపాటి తెలిపారు. శాశ్వత అధికారమే లక్ష్యంగా, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు.

**క్యాంపు కార్యాలయంలో...**

సోమవారం ఆయన స్థానిక క్యాంప్ ఆఫీసులో, పార్టీ కార్యాలయంలో బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు, నాదెండ్ల, యడ్లపాడు మండల నాయకులతో సమావేశమయ్యారు. 'సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం' ప్రధాన ఉద్దేశాన్ని.. ప్రభుత్వ ఆలోచనల్ని... పార్టీ భవిష్యత్ లక్ష్యాలను ప్రత్తిపాటి వారికి వివరించారు. ప్రధానంగా పట్టణపరిధిలోని ఇన్ ఛార్జ్ లు.. కే.ఎస్.ఎస్ (కుటుంబసాధికార సారథి) లు ప్రభుత్వ పనితీరును విస్తృతంగా ప్రచారం చేయాలని, మైటీడీపీ యాప్ లో ఎప్పటికప్పుడు తమ పరిధిలోని 50 ఇళ్ల వివరాలు నమోదు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వ పథకాలు..రాయితీలను పార్టీ శ్రేణులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్కులు, కేంద్ర రాష్ట్రప్రభుత్వ సబ్సిడీ రుణాలతో శ్రేణులు మెరుగైన భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చని ప్రత్తిపాటి చెప్పారు.

**వైసీపీ చేయలేని అభివృద్ధి..సంక్షేమాన్ని కూటమిప్రభుత్వం ఏడాదిలోనే చేసింది**

పదవులు పొందిన వారు ప్రజల్లో తిరగాల్సిందేనని, తమకు బాధ్యతలేదన్నట్టు వ్యవహరిస్తే వారే నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఏడాదిపాలనపై ప్రజల సంతృప్తి ఎలా ఉందో తెలుసుకోవాల్సిన బాధ్యత బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు..కే.ఎస్.ఎస్ లదేనన్న ప్రత్తిపాటి. ప్రతి ఇంటికీ వెళ్లి.. గత ప్రభుత్వ పాలనకు.. కూటమి ఏడాదిపాలన మధ్య వ్యత్యాసాన్ని అర్థమయ్యేలా వివరించాలన్నారు. గత పాలకులు బటన్ నొక్కుడుపేరుతో చేసిన మోసాల్ని.. పాలన ముసుగులోసాగించిన దోపిడీని ప్రజలకు వివరించాలన్నారు. ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి.. సంక్షేమం కూటమిప్రభుత్వం కేవలం సంత్సరంలోనే చేసినదాన్ని ప్రజలకు ఓపిగ్గా వారికి వివరించాలన్నారు. గ్రామాల్లోని ఎన్నారైలను సంప్రదించి వారిని పీ-4లో భాగస్వాముల్ని చేయాలన్నారు. గ్రామనాయకత్వం పీ-4పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బూత్ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తే టీడీపీ గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి కన్వీనర్ తన పరిధిలోని 400-500 ఇళ్లలోని వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. మన నాయకత్వం రాష్ట్రానికి... ప్రజలకు చేసిన మంచి గురించి చెప్పుకుంటే చాలని, రాష్ట్రంలో మరేపార్టీకి పుట్టగతులు కూడా ఉండవని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంటైనా పార్టీకి.. ప్రజలకు కేటాయిస్తే ఊహించని ఫలితాలు వస్తాయన్నారు.

**పార్టీపరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే నాయకుడి తొలిప్రాదాన్యత..**

పార్టీ పరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే చంద్రబాబుకు ముఖ్యమని, ప్రభుత్వంలో ఉన్నందున మన నాయకుడు ప్రజల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే సత్యాన్ని పార్టీ కేడర్ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. మా నాయకుడే రాష్ట్రాన్ని నిలబెట్టాడని ప్రతి కార్యకర్తల కాలర్ ఎగరేసి గర్వంగా చెప్పుకునే రోజులు వస్తాయన్నారు. కార్యకర్తల కష్టాన్ని మన నాయకులు చంద్రబాబు, లోకేశ్ అర్థం చేసుకున్నారని, ఎప్పుడు ఎలా తమసైనికుల రుణం తీర్చుకోవాలో వారికి బాగా తెలుసునని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని.. జగన్, వైసీపీ నేతలు.. ఆ పార్టీ సోషల్ మీడియా బృందం కల్పిత విషప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు సంకల్పం.. పట్టుదలలో మనమూ భాగస్వాములవుదామని ప్రత్తిపాటి శ్రేణులకు పిలుపునిచ్చారు.

# జోగంపేట లో మెడికల్ క్యాంపు



**గొలుగొండ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా మండలంలో జోగంపేట గ్రామం లో గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్యాం కూమార్ ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శ్యాం కూమార్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్య సూచనలు సలహాలు అందించారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. నిల్వ పదార్థాలు తినకూడని పండ్లు ఆకు కూరలు కూరగాయలు పళ్ళు మాత్రమే తీసుకోవాలి అన్నారు. నిల్వ నీటి గుంటలు ఉండకుండా జాగ్రత్తపడాలి అన్నారు. చిన్న పాటి జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకువేళ్ళాలి అన్నారు. డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి అని డాక్టర్ శ్యాం కూమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సి హెచ్ ఓ) బి జె వి ప్రసాద్ కేపీ నాయుడు హెచ్ ఎస్ విజయ్ కుమారి ఎ ఎన్ ఎం విజయ కుమారి ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన

# చింతలూరు నూకాంబికా అమ్మవారు



**ఆలమూరు,జూలై 7(అఖండ భూమి న్యూస్):** ఆషాడ మాసం సందర్భంగా చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శాకాంబరి ఉత్సవాల్లో అమ్మవారి నామ నక్షత్రమైన అనురాధ నక్షత్రం ఉన్న సోమవారం నాడు అమ్మవారిని వంగ, బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, సొర, బీర, గుమ్మడి బంగాళదుంప, కందదుంప, క్యాప్సికమ్, క్యాబేజీ, బీన్స్, క్యారెట్, అరటి వంటి వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని సైతం వివిధ కూరగాయలు, ఫల, పుష్పాలతో అలంకరించారు. శాకాంబరిగా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారంతా భక్తి తన్మయత్వంతో పులకితులయ్యారు. ఒకప్పుడు దుర్గమాసురుడనే రాక్షసుడి కారణంగా లోకంలో కరువుకాటకాలు ప్రబలాయని, ఆ సమయంలో దేవతల ఆరాధనను మన్నించిన అమ్మవారు శతాక్షి దేవిగా అవతరించి జీవరాశులన్నింటికి అవసరమైన ఆహారం, కూరగాయలు, పాడి పంటలు. జీవజలాలు ఆమె శరీరం నుంచి అందించి పెంచి పోషించిందని, జీవులకు అవసరమైన శాకాలను సృష్టించినందుకుగాను నాటి నుంచి అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజించడం అనవాయితీ అని, ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న వారికి అన్న పానీయాలకు లోటు లేకుండా ఆశీర్వదిస్తారని పండితులు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి మాట్లాడుతూ చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందిస్తున్న వారిని అభినందించారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...

ఎర్ర జెండా సాక్షిగా పేదలకు అండగా ఉంటా... నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ ఉద్బోధ..





**రంగారెడ్డి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ నాలుగోవ మహాసభలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ పార్టీ రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శి కే చందు యాదవ్. జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య. రాష్ట్ర సమితి సభ్యులు పానుగంట పర్వతాలు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కౌన్సిల్. మాకు ఇచ్చిన అవకాశాన్ని. పార్టీ నిబంధనాల ప్రకారం నడుచుకుంటామని అన్నారు, ఎర్రజెండా అండగా ఉంటే ప్రజల సమస్యలను ఆదుకుంటామని, ఎలాంటి సమస్యనైనా ఉద్యమాల ద్వారానే పోరాటాలు చేసి అధికారులను దృష్టికి తీసుకువస్తామన్నారు, గత కొన్ని సంవత్సరాలుగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో పేద ప్రజలు గూడు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమాలకు సిద్ధమయ్యామని పేర్కొన్నారు, సమస్యల ఒడిలో తల్లడిల్లుతున్న ప్రజలను ఒడ్డుకు చేర్చడమే నా వంతు బాధ్యతగా చూసుకుంటామని అన్నారు, రాష్ట్ర అధిష్టానం మేరకు రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో సిపిఐ పార్టీ నుండి శేర్లింగంపల్లి డివిజన్లలో కార్పొరేటర్ పదవికి పోటీ చేయడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై. శేర్లింగంపల్లి నియోజకవర్గం లో స్థానిక సమస్యల పరిష్కారానికి. కృషి చేస్తామన్నారు. శేర్లింగంపల్లిలో ఉన్న సమస్యలను జిహెచ్ఎంసి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎమ్మార్వో, ఇతర అధికారుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు,

## మాదిగలని చెప్పుకోవడం మాకెంతో గర్వంగుంది





**బెల్లంపల్లి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఈరోజు పద్మ శ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగ 56వ పుట్టినరోజు,అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.బెల్లంపల్లి బజార్ రోడ్డు మీదుగా డప్పు కళాకారుల నృత్యాలతో,ఆటపాటలతో బెల్లంపల్లి పట్టణ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ...ఒకప్పుడు మాదిగని చెప్పుకోవడానికి వెనక ముందు అయిన ప్రజలు ఇప్పుడు మాదిగ అని చెప్పుకోవడానికి గర్వంగా చెప్పుకుంటున్నారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 సంవత్సరాల నుండి 31 సంవత్సరంలోకి అడుగుగిడుతున్న సందర్భంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఐదు నెలల పాప అనుమానిస్థితిలో చనిపోయిందని తెలియగానే ఆర్మూర్ ఏసిపి విచారణకు ఆదేశాలు ఇచ్చారు






**బాల్కొండ నియోజకవర్గం భీంగల్ జూలై 7 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ గోనుగుప్పుల గ్రామానికి చెందినటువంటి వంజరి అలియాస్ గంగోని మల్లేష్ తండ్రి పేరు చిన్న రాజన్న వయస్సు 37 సంవత్సరాలు దరఖాస్తు ఇవ్వడమైనది ఏమనగా అతని భార్య అయినా సిరసు రమ్య తాగుడుకు బానిసాయి తన ఐదు నెలల కూతురు అయినటువంటి శివాని నీ పట్టించుకోకుండా ఉండడంతో ఫిర్యాదుదారుడు రమ్యను మందలించగా రమ్య తన కూతురు కారణంగా వారి సంసార జీవితంలో గొడవలు జరుగుతున్నాయని భావించి నిన్న తేదీ 6 7 2025 నాడు ఉదయం 9 గంటలకు ఫిర్యాదుదారుడు పని నిమిత్తం బయటికి వెళ్ళగా అదే అదునుగా భావించి రమ్య తన కూతురు అయిన శివాని ని హత్య చేసినది అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినది ఆర్మూర్ ఏసిపి పూర్తి విచారణకు సిఐ శ్రీధర్ రెడ్డి భీంగల్ ఇన్చార్జ్ ఈరోజు భీంగల్ కి వచ్చి చికిత్స కోసం రమ్యని ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు అనంతరం ఆర్మూర్ ఏసిపి రమ్యని వివరాలు అడిగినప్పుడు తాగిన మత్తులో ఉందని ఎలాంటి వివరాలు చెప్పడం లేదని ఆర్మూర్ ఏసిపి ఈ కేసుని బాల్కొండ సిఐ భీమ్గల్ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డిని విచారణకు ఆదేశాలు ఇచ్చారు పాప శవానికి పోస్టుమార్టం చేస్తేనే వివరాలు తెలుస్తాయని సిఐ శ్రీధర్ రెడ్డి చెప్పారు పూర్తి విచారణ జరిప తే వివరాలు తెలిస్తే అని సిఐ శ్రీధర్ రెడ్డి చెప్పారు పూర్తి వివరాలు కోసం గోంగెప్పుల గ్రామానికి భీమ్గల్ ఎస్ఐ ఇంచార్జ్ సిఐ వెళ్లి కేసు దర్యాప్తు చేసి ఫిర్యాది ద్వారా విచారణ చేసి కేసు పెట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు

# కామారెడ్డి సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు...

రాష్ట్ర రోడ్లు భవనాలు ,సినిమాటోగ్రఫీశాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

100 పడకల ఆసుపత్రి, ట్రామా సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి.

విద్యుత్ సరఫరా సజావుగా సాగేందుకు అవసరమైన సబ్ స్టేషన్ల నిర్మాణం

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

లాభసాటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి.

మిషన్ భగీరథ అదనపు పైప్ లైన్ నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలి.

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించిన మంత్రి కొమటిరెడ్డి.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీశాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించి స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ళ సంజీవ్ రెడ్డి లతో కలిసి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఘన స్వాగతం పలికారు. జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు - పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద 4 కోట్ల 86 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను మంత్రి ప్రారంభించారు. బిచ్కుంద నుంచి డోంగ్లీ వరకు 13 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టిన రొడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై కలెక్టర్, పలు ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ లైన్ సమస్యలు, సాగు నీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య సేవలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, అటవీ భూముల ఆక్రమణల, మహిళా సంఘాలకు రుణాలు వంటి పలు అంశాలను మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ. జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అదనపు సబ్ స్టేషన్ లు నిర్మించాలని, వీటి నిర్మాణానికి అనువైన భూములను ఎంపిక చేసి ప్రతిపాదనలు సమర్పించాలని, డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ కాల్వ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ పనుల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పై నివేదిక అందించాలని అన్నారు. పెండింగ్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అవసరమైన ప్రతిపాదనలు జూలై 9 నాటికి అందిస్తే తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర ల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, కావున ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర డ్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సన్న రకం ధాన్యం,కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. డి.ఎం.ఎఫ్.టీ నిధులను ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలకు కొనుగోలు, పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పనకు వినియోగించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన అదనపు పైప్ లైన్, బోర్ వెల్స్ పనులకు సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు దశల వారిగా అర్హులందరికీ అందుతాయని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. 5 లక్షల రూపాయల 4 దశలలో లబ్ధిదారుల ఖాతాలలో గ్రీన్ ఛానల్ ద్వారా జమ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లక్షల మేరకు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో పాత రోడ్డు మరమ్మత్తు, పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సమర్పిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ పెట్రోల్ బంక్ రైస్ మిల్ వంటి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# సర్వసమాజ్ అధ్యక్షుడు నీలం రవి ఆధ్వర్యంలో ఈరోజు భీంగల్ పట్టణ కేంద్రంలో పలు కార్యక్రమాలు చేయడం జరిగింది





**బాల్కొండ నియోజకవర్గం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ప్రభుత్వ ఆసుపత్రి కి %శీ%వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందజేయాలని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి కోరారు. సోమవారం స్థానిక ప్రభుత్వ దవాఖాన వైద్యుడు అజయ్ పవర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో వైద్యులతో పాటు సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని, రోగులకు కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అత్యవసర మందులైన పాము కాటు, కుక్క కాటుకు కావాల్సిన మందులు సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రోగ్రాం లు చేయాలని కోరారు. అనంతరం స్థానిక కస్తూరిభా పాఠశాల కు వెళ్లి భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందజేయాలని అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ అనురాధ మేడం ని కలిసి ఇక్కడ ఏమైనా సమస్యలు ఉంటే సర్వసమాజ్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా డైనింగ్ హాల్ మంజూరైన నేపథ్యంలో త్వరలో నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ఆవరణలో గడ్డి తొలగించి, ఆవరణ శుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సర్వసమాజ్ కమిటీ సభ్యులు బర్ల మోహన్ ఉన్నారు. కస్తూర్బా గాంధీ హాస్టల్ ప్రిన్సిపాల్ అనురాధ మేడం మాట్లాడుతూ ఈరోజు హాస్టల్ కి వచ్చిన సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవితో హాస్టల్ విషయాలు మాట్లాడడం జరిగిందని దానికి అధ్యక్షుడు నీలం రవి కొన్ని హామీలు ఇచ్చారని ఇక్కడ హాస్టల్ ని పరిశీలించిన తర్వాత ఆహారం పట్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వర్షాకాలం కాబట్టి పిల్లలకు ఆహారం విషయంలో జాగ్రత్త పాటించాలని గతంలో జరిగిన తప్పు మళ్ళీ జరగదు అని అధ్యక్షుడు నీలం రవి అక్కడ వంట చేస్తున్న వాళ్లని ఈ కార్యక్రమంలో అధ్యక్షుడితో పాటు సర్వ సమాజ కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్ పాల్గొనడం జరిగింది.




## భీంగల్ మండల్ మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీల ఏర్పాటు చేసినట్టు కమిషనర్ తెలిపారు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 7 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం నాడుఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరిగింది వర్షాకాలం పొంచి ఉన్న వ్యాధుల నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయించడం జరిగిందని భీంగల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల్లో డెంగ్యూ, చికెన్ గున్య, మలేరియా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కోసమే ప్రభుత్వం ద్వారా ప్రజలకు సూచన చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాధులు వాటి లక్షణాలు ఫ్లెక్సీ ల్లో వివరించడం జరిగింది. ఫ్లెక్సీ ల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. భీంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగిల యువరాణికి చికిత్స కోసం వైద్యులు ఉంటారని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వెళ్లాలని భీంగల్ కమిషనర్ గోపు గంగాధర్ ప్రజలకు తెలియజేశారు.

## వెల్దుర్తి లో ఎమ్మార్పీఎస్

# ఆవిర్భావ జండా ఆవిష్కరణ



**వెల్దుర్తి జూలై 7 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలోని 15 వ వార్డు నందు సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు మాజీ జెడ్పిటిసి ఐజయ్య, మాస పోగు బజారు, నాయకంటి సుధాకర్, బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యం శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లా నందు ఈదు మూడు గ్రామంలో 20 మంది యువకులతో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల భవిష్యత్తు కు నాంది పలికిందన్నారు. మందకృష్ణ మాదిగ రాజకీయపరంగా పోకుండా కుల సంఘంలో ఏబిసిడి వర్గీకరణను సాధించి రెండవ అంబేద్కర్ గా మాదిగల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా మాదిగలమంతా ఏ రాజకీయ జెండాను మోయకుండా మన ఎమ్మార్పీఎస్ జెండా కింద ఉంటే రక్షణగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యచంద్ర, మోష, బింగిదొడ్డి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన వంతెనను పరిశీలించిన డి.ఇ.పోచారావు,చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు గారపాటి



**ఆలమూరు,జూలై 7 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామం నుండి మండపేట వెళ్ళు పూర్వపు కాలువ వంతెన వర్షాలకు కూలిపోవడంతో ఆలమూరు నీటి వినియోగదారుల సంఘం డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి,చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ పరిశీలించి ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు తెలియజేయగా వెంటనే స్పందించిన డిఇ పోచారావు, డ్రైన్ జే ఇ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి విచ్చేసి కూలిన వంతెనను పరిశీలించి వెంటనే రైతులకు రాకపోకలు జరిగే విధముగా ఏర్పాట్లు చేస్తామని చింతలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ కి డి ఇ పోచారావు తెలియజేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559